జై శ్రీమన్నారాయణ!

## విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై 27 అడుగుల ఏకశిల

# "శ్రీ విఘ్నవిమోచక హనుమాన్"

## ప్రాణప్రతిష్ఠా మహోత్సవ శుభాహ్వానము



**6.3.2026 నుండి**

**8.3.2026 వరకు**

ముహూర్తము
తేది - 8.3.2026
ఉదయం10.55 ని॥లకు



**ఇదే మా ఆహ్వానం!**

పరమహంస పరివ్రాజకులు

**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వామివారి**

**ప్రత్యక్షపర్యవేక్షణలో.....**

శ్రీమదుభయవేదాంతాచార్యపీఠం,
సీతానగరం - 522 501 గుంటూరుజిల్లా, ఫోన్ : 08645-272929, 8897151553

## జై శ్రీమన్నారాయణ!

వాయుసూనుం సదా రామపాదసేవా ధురంధరమ్ ।
రామదూతం హి తం నౌమి విజయాచలవాసినమ్ ॥

ఈ పర్వతము మీద మొదట లభించిన ప్రాచీన శిలామూర్తి ఆంజనేయస్వామి. ఈయన రాక వల్లనే మిగిలిన ఆలయాలన్నీ నిర్మితాలైనాయి. అందుకే ఈయన ఈ విజయకీలాద్రికి క్షేత్రపాలకుడయ్యాడు. విజయకీలాద్రిపై క్షేత్రపాలకుడిగా వెలిసిన ఆంజనేయస్వామిని ఇప్పుడు 27 అడుగుల ఎత్తైన ఏకశిలా ఆంజనేయస్వామి వారి యొక్క నూతన ఆలయ, విమాన, శిఖర, బింబ, ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవములో పాల్గొని ఆ మహావీర విక్రమ భజరంగికి శ్రీరామనామ పులకితులమై ప్రణమిల్లుదాం!. ఈయన కరుణకు పాత్రులవుదాం. హనుమంతుడు వాయుపుత్రుడు అంజనీసుతుడు అమిత బుద్ధిశాలి. సాక్షాత్తు సూర్యునివద్దే విద్యను అభ్యసించినాడు. సార్వభౌముడైన శ్రీరామచంద్ర స్వామికి దాసుడై ఉండే మన ఆంజనేయస్వామి ఎల్లప్పుడు సర్వాంతర్యామిగా ఉండి రామనామం పలికే ప్రతీభక్తుడికి దగ్గరగా ఉంటూ, ఎవరైతే ఆ శ్రీరామచంద్రప్రభువు యొక్క నామాన్ని నిరంతరం జపిస్తారో, వారిలో నున్న రోగాలను దుష్టశక్తులను తొలగించి సర్వవిధ విఘ్నములను తొలగిస్తూ వారికి సంకల్పసిద్ధిని కలుగజేస్తాడు.

శ్రీరామ దూతను తలచిన వెంటనే కష్టాలు దూరమవుతాయి సీతమ్మ జాడను తెలిపి శ్రీరామునకు ప్రియాన్ని కలిగించిన ఆ పవన సుతుని దర్శనం సమస్త ఫలదాయకం. హనుమంతున్ని పూజించడం వలన స్వరూప జ్ఞానం తెలియడమే కాక ఐహికాలైన ఆరోగ్యం, చిరాయువు, ఔన్నత్యాలు సిద్ధిస్తాయి. మనందరి భాగ్య విశేషం చేత, శ్రీశ్రీశ్రీ చిన్నజీయరుస్వామివారి దివ్య కరకమలములచే శ్రీఆంజనేయ స్వామి వారి ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుంది.

మనందరం కలిసి ఈ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొని
ఈ విజయాచలవాసుడైన
శ్రీవిఘ్నవిమోచక హనుమాన్
వారి కృపకు పాత్రులం అవుదాం!

## నిత్య కార్యక్రమాలు

### తేది - 5.03.2026 గురువారం

సాయంత్రం : విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకురారోపణ.

### తేది - 6.03.2026 శుక్రవారం

ఉదయం : అరణిమథనం, అగ్నిప్రతిష్ఠ, చతుస్థానార్చన, మన్యుసూక్త హవనం, పంచగవ్య శుద్ధి, పూర్ణాహుతి, అష్టోత్తర శతకలశాభిషేకం.

సాయంత్రం: అగ్నిముఖం, వాస్తుపూజా, హనుమద్వైభవ ప్రవచనం, హనుమద్వాహన సేవ, పూర్ణాహుతి.

### తేది - 7.03.2026 శనివారం

ఉదయం : మన్యుసూక్త హవనం, మూలమంత్ర హవనం, ఛాయాధివాసం, హనుమద్వైభవ ప్రవచనం, పూర్ణాహుతి

సాయంత్రం : అగ్నిముఖం, తత్త్వన్యాస హోమం, పూర్ణాహుతి, సామూహిక హనుమద్ పూజా, హనుమద్వాహన సేవ.

### తేది - 8.03.2026 ఆదివారం

ఉదయం : చతుస్థానార్చన, మన్యుసూక్త హవనం, మహాపూర్ణాహుతి, ఉదయం 10.55 ని॥లకు స్వాతీ నక్షత్ర యుక్త వృషభలగ్న సుముహూర్తమున శ్రీశ్రీశ్రీ చిన్నజీయరుస్వామివారి కరకమలములచే శ్రీవిఘ్నవిమోచక హనుమాన్ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం, "మహాకుంభసంప్రోక్షణ", ప్రథమారాధనా, అనంతరం తీర్థ ప్రసాదగోష్ఠి, విశేష తదీయారాధన.

## విశేష కార్యక్రమాలు

ప్రతిరోజు సుందరకాండ పారాయణ, గోపూజ, హనుమాన్ చాలీసా పారాయణ, అఖండ హరేరామనామ సంకీర్తన, హనుమద్ పూజలు, విశేష తదీయారాధన జరుగును.

ఆచార్యుల సమక్షంలో జరిగే ఈ ప్రతిష్ఠలో
అందరూ కైంకర్యం సమర్పించి
హనుమంతుని అనుగ్రహాన్ని పొందగలరు.

**Vijayakiladri Divya Kshethram**

**Ac No. :09489460000141**

**YES Bank IFSC :YESB0000948**

**Eluru Road,Vijayawada**

క్యుఆర్ కోడ్ లేదా అకౌంట్ నెంబరు ద్వారా
మీ కైంకర్యమును సమర్పించి
మీకు వచ్చినటువంటి మెసేజ్‌ని స్క్రీన్‌షాట్‌ను మరియు
మీ గోత్రం పేర్లను **8897151553**కు
వాట్సాప్ చేయగలరు.



PAY BY
BHIM UPI
BHARAT INTERFACE FOR MONEY · UNIFIED PAYMENTS INTERFACE
Scan QR Code

OR

VPA (Virtual Payment Address)/ UPI ID
VIJAYAKILADRI@yesbank

Powered by
YES BANK

శ్రీమదుభయవేదాంతాచార్యపీఠం,
సీతానగరం - 522 501 గుంటూరుజిల్లా,
ఫోన్ : 08645-272929, 8897151553